# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 30 పేజీలు - 6 మంగళవారం 24 డిసెంబర్ 2024


## అమెరికాలో అనుమానాస్పదస్థితిలో విద్యార్థి మృతి

తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్23: అమెరికాలో ఉన్నత చదువులు, ఉద్యోగావకాశాల కోసం యూఎస్ వెళ్లిన పలువురు విద్యార్థులు అక్కడ జరిగిన ప్రమాదాల్లో మరణిస్తున్నారు. తాజాగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఓ విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం మాదన్నపేటకు చెందిన 25 ఏళ్ల బండి వంశీ గతేడాది జులైలో ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. అక్కడ మిన్నెసొటాలో పార్ట్‌టైం జాబ్ చేస్తూ.. ఎంఎస్ చదువుతున్నాడు. అయితే, అతడు ఆదివారం తాను ఉంటున్న అపార్ట్‌మెంట్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న కారులో శవమై కనిపించాడు. అదే అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న హన్మకొండ జిల్లాకు చెందిన యువకులు ఆదివారం ఉదయం వంశీ మృతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వంశీ మృతితో మాదన్నపేట గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కుమారుడి మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.



## పివికి సిఎం రేవంత్ రెడ్డి నివాళి

తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్23: భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా ఆయనకు పలువురు నేతలు ఘనంగా నివాళి అర్పించారు. సిఎం రేవంత్ తన నివాసంలో పివి చిత్రపటం వద్ద ఘనంగా నివాళి అర్పించారు. పివి ప్రధానిగా చేసిన సేవలను స్మరించుకున్నారు. దార్శనిక నేత పివి అని కొనియాడారు. తెలుగు ముద్దుబిడ్డ ప్రధానిగా దేశానికి దిశా నిర్దేశం చేశాడని కీర్తించారు.



## పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు

● రోజ్‌గార్ మేళాలో నియామకపత్రాలు ● కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్23: అభ్యర్థుల ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు కల్పిస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. చాంద్రాయణగుట్ట సీఆర్పీఎఫ్ గ్రూప్ సెంటర్‌లో రోజ్‌గార్ మేళా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కేంద్ర ఉద్యోగాలకు ఎంపికైన 526 మందికి ఆయన నియామక పత్రాలు అందజేశారు. దేశ వ్యాప్తంగా 71 వేల మందికి నేడు నియామక పత్రాలు అందజేస్తున్నట్లు చెప్పారు. పూర్తి పారదర్శక విధానంలో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. దళారుల మాట విని మోసపోవద్దని ఉద్యోగార్థులకు సూచించారు.

వివరాలు 2లో

## యువతకు 10 లక్షల ప్రభుత్వోద్యోగాల కల్పన: ప్రధాని




## పీవీ నరసింహారావు తెలంగాణలో పుట్టడం మనకు గర్వకారణం : కేటీఆర్


తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్23: ఆర్థిక వేత్త, రాజనీతిజ్ఞుడు, బహుభాషా కోవిదుడు భారతరత్న, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా నివాళులర్పించారు. ఆర్థిక సంస్కరణలతో భారతదేశ ముఖచిత్రాన్ని మార్చిన మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమని చెప్పారు. గడ్డు కాలంలో దేశానికి ప్రధానిగా సేవలందించిన పీవీ.. ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని కాపాడారని, తన పాలనతో ఆధునిక భారతానికి బాటలు వేశారని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత.. తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహా రావు గారిని బీఆర్ఎస్ ప్రభుత్వం సముచితంగా గౌరవించిందని వెల్లడించారు. పీవీ నరసింహా రావు శత జయంతి ఉత్సవాలను కేసీఆర్ ప్రభుత్వం ఘనంగా నిర్వహించిందని గుర్తుచేశారు. నెక్లెస్ రోడ్‌కి పీవీ మార్గ్ అని పేరు



పెట్టిందని, ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసిందన్నారు. వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరు పెట్టిందని చెప్పారు. అంతే కాదు.. పీవీ నరసింహా రావుకి భారతరత్న ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం తరఫున కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం పంపించిందని తెలిపారు. వారి కూతురిని ఎమ్మెల్సీగా గౌరవించిందన్నారు. భారతరత్న పీవీ.. తెలంగాణ ఠీవి అని ఎక్స్ వేదిగా ట్వీట్ చేశారు.

## గాజాపై ఇజ్రాయెల్ దాడులు.. 22 మంది మృతి

తొలి అక్షరం/జెరూసలెం,డిసెంబర్23: గాజాపై శనివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు ఇజ్రాయెల్ సాగించిన వైమానిక దాడుల్లో 22 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఐదుగురు చిన్నారులు ఉన్నారు. మువాసీ ఏరియాలో ఇజ్రాయెల్ ప్రకటించిన మానవతా జోన్‌లోని శరణార్థి శిబిరంపై సోమవారం జరిగిన దాడిలో ఇద్దరు చిన్నారులతో సహా మొత్తం ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. మరో ఆరుగురు సహాయం అందిస్తున్న కాన్వాయ్‌పై జరిగిన దాడిలో మృతి చెందారని నాసర్ ఆస్పత్రి రికార్డులు చెబుతున్నాయి.మువాసీలో కారుపై జరిగిన దాడిలో ఇద్దరు చనిపోయారు. వేరే దాడిలో ఒకరు చనిపోయారు. డెయిర్ అల్ బలా నగరంలో శరణార్థుల శిబిరంగా మారిన



స్కూలుపై వైమానికదాడి వల్ల ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని అల్ అక్సా మార్టైర్స్ ఆస్పత్రి వెల్లడించింది. ప్రజల్లో కలిసి ఉంటున్న ఉగ్రవాదులపై నే తాము దాడులు జరిపినట్టు ఇజ్రాయెల్ మిలిటరీ వెల్లడించింది. ఆదివారం రాత్రి బాగా పొద్దుపోయాక మానవతా జోన్‌లో హమాస్ మిలిటెంట్‌ను టార్గెట్ చేసి దాడి చేసినట్టు పేర్కొంది.

## అల్లు అర్జున్‌కు పోలీసుల నోటీసులు

● నేడు స్టేషన్ విచారణకు హాజరు కావాలని ఆదేశం

తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్23: సినీ నటుడు అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసులు నోటీసులు జారీ చేశారు. మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని నోటీసులో పేర్కొన్నారు. డిసెంబరు 4న సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రశ్నించనున్నారు. 'పుష్ప 2' ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద విషాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.దీనికి సంబంధించి 18 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో అల్లు అర్జున్ 11వ నిందితుడిగా ఉన్నారు. డిసెంబరు 13న ఆయన్ను అరెస్టు చేసిన



పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టగా.. న్యాయస్థానం రిమాండ్ విధించింది. అనంతరం రూ.50 వేల వ్యక్తిగత పూచీకత్తుతో నాలుగు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో అల్లు అర్జున్‌కు మరోసారి నోటీసులు జారీ చేసిన పోలీసులు.. తొక్కిసలాట ఘటనపై మరింత లోతుగా విచారించే అవకాశముంది.

## రెచ్చగొట్టే ప్రశ్నలతో సహనం కోల్పోయా...

క్షమాపణలు చెబుతూ సీపీ ఆనంద్ పోస్ట్

తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్23: జాతీయ మీడియాను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలకు గానూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ క్షమాపణలు చెప్పారు. సంధ్య థియేటర్ ఘటనపై నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో తాను సహనం కోల్పోయానని చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా క్షమాపణలు చెబుతూ ట్వీట్ పెట్టారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనపై నిజనిజాలను వెల్లడించేందుకు ఆదివారం ప్రెస్ మీట్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రోజు థియేటర్ వద్ద ఏం జరిగిందో తెలిపే వీడియోలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. ఈ క్రమంలో నేషనల్ మీడియాను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు.



సంధ్య థియేటర్ ఘటనకు జాతీయ మీడియా మద్దతు ఇస్తోందంటూ వ్యాఖ్యానించారు. సీపీ వ్యాఖ్యలను జర్నలిస్టులు తీవ్రంగా తప్పుబట్టారు. ఈ నేపథ్యంలో తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో సహనం కోల్పోయినట్లు వివరణ ఇచ్చారు. ఆ సమయంలో తాను కాస్త సంయమనం పాటించాల్సింది అన్నారు. తాను చేసింది పొరపాటుగా గుర్తించి.. నేషనల్ మీడియాపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటన్నట్లు తెలిపారు. ఈ మేరకు క్షమాపణలు చెప్పారు. సీపీ పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.



## వంగరలో నవోదయ విద్యాలయం

● పివి వర్ధంతి వేడుకల్లో మంత్రి పొన్నం


తొలి అక్షరం/హనుమకొండ,డిసెంబర్23: నవోదయ విద్యాలయాన్ని వంగరలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. భీమదేవరపల్లి మండలం వంగరలో పీవీ నరసింహారావు 20వ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, పీవీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... వారసత్వం లేకుండా నాటి రాజకీయాల్లో ఎదిగిన వ్యక్తి పీవీ నర్సింహారావు అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. భారతదేశానికి ఆర్థిక స్వాతంత్రాన్నితెచ్చిన వ్యక్తి పీవీ అని చెప్పారు. ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే అన్నట్లుగా.. ప్రధాని అయినా తన ఊరి గురించే ఎక్కువగా ఆలోచించిన వ్యక్తి పీవీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు. ఇదిలావుంటే మానవీయ విలువలతో అందరూ కలిసి మెలిసి ఉంటూ.. ఎలాంటి ఘర్షణలు లేకుండా అందరూ ప్రేమ, ఆప్యాయతలతో ముందుకు పోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం పర్యటించారు. హుస్నాబాద్‌లోని లక్ష్మి గార్డెన్స్‌లో తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలు -2024 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు , సింగిల్ విండో చైర్మన్ శివయ్య , నియోజకవర్గంలోని 7 మండలాల నుంచి

వివరాలు 2లో

## భారతీయ రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్

● వందే భారత్ రైలు త్వరలో స్లీపర్ కోచ్‌లు

తొలి అక్షరం/న్యూఢిల్లీ, డిసెంబర్ 23: భారతీయ రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్ చెప్పింది. లోడెడ్ సిమ్యులేషన్ ట్రయల్స్ కోసం కోచ్‌లను ఐసీఎఫ్ చెన్నైకి పంపినట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ట్రయల్ తర్వాత రైళ్లు వివిధ నగరాల మధ్య రాకపోకలు సాగిస్తాయన్నారు. భారతదేశపు తొలి స్లీపర్ వందే భారత్ రైలు త్వరలో ట్రయల్ రన్ మొదలవనున్నది. అయితే, ట్రయల్ రన్ పూర్తయ్యేందుకు దాదాపు రెండునెలల సమయం పట్టే అవకాశం ఉంది. ప్రస్తుతం తొలి రైలు ఏ మార్గంలో నడుస్తుందనే చర్చ సాగుతున్నది. దేశంలోని వివిధ రైల్వే జోన్ల నుంచి రైల్వేబోర్డుకు భారీగానే ప్రతిపాదనలు వచ్చినట్లు రైల్వేవర్గాలు పేర్కొన్నాయి. ప్రధానంగా బెంగళూరు, ఢిల్లీ, ముంబయి నుంచి ప్రారంభించేందుకు ఎక్కువగా అవకాశాలున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయంలో త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం వందే భారత్ స్లీపర్ రైలు చార్జీలు రాజధాని ఎక్స్‌ప్రెస్‌తో సమానంగా ఉంటాయని రైల్వేశాఖ మంత్రి ఇప్పటికే స్పష్టం చేశారు.



## నరేందర్ రెడ్డికి హైకోర్టులో ఊరట





# స్థితప్రజ్ఞుడు పివి నరసింహారావుతో ప్రయాణం అదృష్టం

- ఎల్పీజీ జాతీయ అధ్యక్షుడు,మీరా సంగీత మండలి అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు






**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్23:** స్థితప్రజ్ఞుడు పివి అంతటి మహా వ్యక్తితో సన్నిహితంగా ఉండి రాజకీయాలకు ఆకర్షితులైన వారిలో నేను ఒకడిని.కేవలం మేమిద్దరమే కారులో ఎన్నో సార్లు ప్రయాణం చేసిన అదృష్టం తనకు కలిగిందని,తన జీవితములో భగవతుడు ఇచ్చిన వరంగా ఆయనతో పనిచేసిన సుదీర్ఘ కాలం తన జీవితములో గోల్డెన్ పీరియడ్ అని తెలిపారు.ఆయనతోనే రాజకీయ ప్రవేశం చేసి,ఆయన భావాలకు అనుగుణంగా పని చేయడం,ఆయన మెప్పుదల పొందడం ఆ మాహా వ్యకి ఒకటి తలిస్తే, భగవంతుడే వేరే మార్గాన్ని ఇవ్వడం జరిగిందని.కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవ చాలా గొప్పదని,కేవలం ఇందిరా గాంధీ,కొంతవరకు రాజీవ్ గాంధీ తప్ప పార్టీలో చాలా మంది నాయకులకు అసూయ పెరిగిందనే చెప్పాలి.దాని కారణంగానే పార్టీలో సముచిత స్థానం ఇవ్వడానికి ప్రతి అడుగు కష్టమైనదే.ఆఖరికి వారి అసూయ వారి చనిపోయిన కూడా కొనసాగే ప్రయత్నం జరిగింది.అయినా నా దృష్టిలో ఆయన అజాత శత్రువు ఆ యన ద్వారా నేర్చుకున్న ప్రధానమైన అంశాలు కులమతాల విషయాలలో స్పష్టత,దేశం పట్ల గౌరవం,మన బాధ్యత, రాజకీయాలలో ఉండవలసిన ఓపిక,మాట్లాడే పద్దతి, మాట్లాడే విషయాలపై పూర్తి అవగాహన,వారు నా జీవితానికి జన్మిచ్చిన తండ్రి అడ్వకేట్ మృత్యుంజయ రావు తరువాత పివి గారే ప్రతీకలు.తండ్రి దగ్గరి భందువు అవడం,ఆయన తనయుడు ప్రభాకర్ రావు ప్రోత్సహం ఆయనతో సాన్నిహిత్యాన్ని ప్రధాన కారణాలు,ఆయన నచ్చే గుణాలు నాకున్నాయి గుర్తించడం నా అదృష్టం.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా వారికి సముచిత స్థానాన్ని ఇవ్వకపోయినా,విశ్వాసం వీడక పార్టీకి సేవ చేసిన మహా నాయకుడు.కాంగ్రెస్ పార్టీకి పునర్జన్మనిచ్చిన మేధావి.మైనార్టీ ప్రభుత్వాన్ని విజయవంతంగా అయిదు సంవత్సరాలు నడిపి పార్టీకి ప్రాణం పోసిన వ్యక్తి.అంతటి గొప్ప పని తీరును కూడా జీర్ణించుకోలేక, ఎన్నికలలో వారి అనైక్యతతో పార్టీ అపజయానికి పాలైయ్యే విదంగా ప్రవర్థించిన విధానం ఆఖరి క్షణాలలో వారిని చాలా బాధించింది. నమ్మిన వారందరు వెన్నుపోటు పొడవల్సిన పరిస్థితి ఏర్పడింది. వారి గొప్పతనాన్ని వ్యక్తిగతంగా ప్రతిఒక్కరు హర్షించేవారు, గౌరవించేవారు. ఆయన పట్ల పార్టీలకతీతంగా అందరు ప్రేమించిన అధిష్టాన ప్రవర్తన వల్ల వారిని కలవడానికి వెనుకాడేవారు. కానీ వారు ఇందిరా గాంధి మన్ననలతో పార్టీలో ముఖ్యమైన పదవులలోఉండి, 1977 లో హనుమకొండ పార్లమెంట్ నుండి గెలవడం, దేశములో కాంగ్రెస్ పార్టీ ఇందిరా గాంధీతో సహా ఓడిపోవడం, ఢిల్లీలో ఇందిరా గాంధీతో కలసి పార్టీ పునఃప్రతిష్ఠ చేయడానికి చేసిన కృషి, ఆయన పట్ల నమ్మకం పలు రెట్లు పెరిగి గాంధీ కుటుంబానికి అతి సన్నిహితుడుగా, కుటుంబ శ్రేయోభిలాషిగా, కుటుంబ సభ్యుడుగా ఒకడవడం, కొంత మంది సీనియర్లకు నచ్చని విషయం. వారి వ్యతిరేకత ప్రభావితం కాలేక, కాంగ్రెస్ ప్రభంజనం వల్ల జనతా పార్టీ కేవలం రెండున్నర సంవత్సరాలకే ప్రజలు తిరస్కరించడం, ఇందిరా గాంధీ ప్రధాని అవడం వారి కేబినెట్లో పివి విదేశాంగ మంత్రి అవడం, తదుపరి రక్షణ, హోమ్ లాంటి ప్రధాన శాఖలు నిర్వహించడమే కాక పార్టీ కార్యక్రమాలలో పూర్తిగా నిమగ్నమవడం వలన, వారి నియోజకవర్గానికి ప్రజల కోరిక మేరకు రాలేక పోవడం, దాన్ని ఆసరాగా తీసుకొని చాలా వరకు విష ప్రచారం జరగడం 1984 లో ఎన్నికలలో ఓడడం, వరంగల్ తీరని నష్టం జరిగినదనే చెప్పాలి. తద్వారా వరంగల్ అన్ని రంగాలలో నష్టవాటిల్లిందని ప్రజలు గుర్తించడం జరిగింది. కానీ పార్టీ వారిని రాంటెక్ నుండి గెలిపించి, కేబినెట్లో ప్రముఖుడుగా కొనసాగించడం, ఇందిర మరణాంతరం, రాజీవ్ నేతృత్వములో వారికి పార్టీలో తగిన గౌరవ మర్యాదలుండేవి. రాజీవ్ ఆకాల మరణం వారు తప్ప ప్రధాన మంత్రిగా ఎవరు తట్టుకోలేరనే పార్టీ నిర్ణయం వారిని ప్రధానిగా చేయవలసి వచ్చింది. తర్వాత వారి దక్షత, సుపరిపాలన మనదేశ కీర్తి ప్రఖ్యాతి పెరిగినప్పటికీ అధిష్టానంతో వారి విభేదాలు ఓటమికి కారణమైనవి. ఏదిఏమైనా వారు అవసానదశలో పార్టీకి తిరిగి ప్రాణంపోశారు అనడంలో అతిశయోక్తి లేదు. హనుమకొండ పార్లమెంట్ గెలిచినప్పటినుండి వారి ఆఖరి క్షణం వరకు వారి వెన్నంటే ఉండడం, ఎన్నో జ్ఞాపకాలు, ఎన్నెన్నో స్మృతులు. వారితో గంటలు షటిల్ బాడ్మింటన్ ఆడడం, రోజుల పాటు సంగీత విభావరిలో పాల్గొనడం, వారు కవి సమ్మేళనాలలో పాల్గొన్నప్పుడు వెంటఉండడం నాకు మరువరాని జీవిత గుణపాఠాలు, స్మృతులు. వారితో ఎన్నో సార్లు ప్రయాణం, ఎన్నో విషయాలు తెలుసుకోవడానికి నాకు జీవితములో సుమార్గాలైనవి.



# పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 10 రోజ్ గార్ మేళాలు పూర్తి అయ్యాయని, ఇది 11 వ మేళా అని ఆయన అన్నారు. ఈ రోజుతో కలుపుకొని సుమారుగా పది లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నా. ప్రతి నెల ఉద్యోగ నియామకాలు జరగాలి, ఖాళీలు ఉండొద్దు అని ప్రధాని ఆదేశాలు ఇచ్చారన్నారు. అందుకే రెగ్యులర్ గా నియామకాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. గతంలో ఉద్యోగ నియామకాల్లో అవినీతి జరిగేది.. ఇప్పుడు పూర్తిగా పారదర్శకంగా నియామకాలు జరుగుతున్నాయని, నా మంత్రిత్వ శాఖలో మొత్తం రెగ్యులర్ కాంట్రాక్టు ఇతర కలిపి 8 లక్షల ఉద్యోగులు ఉంటారు? ఖాళీలను వెంటనే భర్తీ చేస్తున్నామన్నారు. కరోనాతో ఎన్నో దేశాలు ఆర్థికంగా అతలాకుతలం అయ్యాయని, మన దేశంలో తయారు అవుతున్న మొబైల్ ఫోన్‌లను అభివృద్ధి చెందిన దేశాలకు ఎగుమతి అవుతున్నాయని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. మన దేశంలో 5జి సేవలు అందుతున్నాయి? చాలా దేశాల్లో 5జి లేదని ఆయన అన్నారు. అతి తక్కువ ఛార్జ్ తో నెట్ సేవలు అందిస్తున్న దేశం మన దేశం అని, దేశం లో జఖఎ/డిజిటల్ ట్రాన్సాక్షన్స్ పెరిగాయన్నారు. డిఫెన్స్ పరికరాలు ఎగుమతి చేస్తున్నామన్నారు. మన దేశ యువత అతి తొందరలోనే ప్రపంచాన్ని శాసిస్తుందన్నారు కిషన్ రెడ్డి. మన తల్లి దండ్రులను, మన గ్రామాన్ని, మన మాతృ దేశాన్ని, మన గురువులను ఎప్పటికీ మరవకూడదన్నారు. అభివృద్ధి, సంక్షేమం అందరికీ చేరాలన్నదే తమ ఆకాంక్ష అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. హకీంపేట్‌లోని నిసా కేంద్రంలో నిర్వహించిన రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కేంద్ర ఉద్యోగాలకు ఎంపికైన 340 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే 8.50 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. 10 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వాలనేది కేంద్ర ప్రభుత్వం లక్ష్యమన్నారు. కేంద్ర ఉద్యోగాల్లో అన్ని శాఖల ఖాళీలు భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# యువతకు 10 లక్షల ప్రభుత్వోద్యోగాల కల్పన: ప్రధాని

- ఏడాదిన్నరలో ఆ శాశ్వత ఉద్యోగాలు ఇచ్చాం
- 71 వేల మందికి పైగా ఉద్యోగ నియామక పత్రాలు
- రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోడీ వెల్లడి




**తొలి అక్షరం/న్యూఢిల్లీ, డిసెంబర్ 23:** గడచిన ఏడాది లేదా ఏడాదిన్నర కాలంలో యువజనులకు రమారమి పది లక్షల శాశ్వత ప్రభుత్వోద్యోగాలను తమ ప్రభుత్వం కల్పించిందని ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం వెల్లడించారు. పరోక్షంగా ఒక రోజ్‌గార్ మేళాలో రిక్రూట్‌లను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, పూర్వపు ప్రభుత్వాల హయాంలో ఎన్నడూ ఆ విధంగా 'మిషన్ పద్ధతి'లో ఉద్యోగాల కల్పన జరగలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో 71 వేల మందికి పైగా వ్యక్తులకు నియామక పత్రాలు అందజేశారు. యువ జనాభా తమ ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలకు కేంద్రం అని ఆయన పేర్కొన్నారు. నిజాయతీ, పారదర్శకత నియామక ప్రక్రియకు ఆధారంగా ఉన్నాయని మోడీ చెప్పారు. కొత్త నియుక్తులలో అధిక సంఖ్యాకులు మహిళలని మోడీ తెలియజేశారు. వారు ప్రతి రంగంలో స్వావలంబన సాధించాలన్నది తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన చెప్పారు. మహిళలకు 26 వారాల ప్రసూతి సెలవు మంజూరు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం వారి కెరీర్‌లో ఎంతో ఉపయుక్తంగా ఉందని ఆయన తెలిపారు. 'పిఎం ఆవాస్ యోజన' కింద నిర్మించిన ఇళ్ల యజమానుల్లో అధిక సంఖ్యాకులు మహిళలే అని ప్రధాని చెప్పారు. దేశంలో మహిళా వికాసం చోటు చేసుకుంటున్నదని ఆయన చెప్పారు. భారతీయ యువజనుల సామర్థ్యాలను, ప్రతిభను గరిష్ఠంగా వినియోగించుకోవడం తమ ప్రభుత్వ ప్రాథమ్యం అని మోడీ తెలియజేశారు. స్టార్టప్ భారత్, డిజిటల్ భారత్ లేదా రోదసి, రక్షణ రంగాల్లో సంస్కరణలు వంటి పలు పథకాలకు వారే కేంద్రమని ఆయన పేర్కొన్నారు.జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) యువజనుల అభివృద్ధి కోసం చర్యలు తీసుకున్నదని ఆయన చెబుతూ, ఈ విషయంలో మాతృభాష వినియోగానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఉద్ఘాటించారు. యువజనులు 13 భారతీయ భాషల్లో నియామక పరీక్షలు రాయగలిగేందుకు భాష అడ్డుగోడ కాకుండా తమ ప్రభుత్వం చూసిందని ప్రధాని తెలిపారు. మాజీ ప్రధాని చరణ్ సింగ్ గ్రామీణ భారతం అభివృద్ధి కోసం, దేశ ప్రగతి కోసం పాటుపడ్డారని మోడీ పేర్కొంటూ, గ్రామాల్లో స్వయం ఉపాధి అవకాశాల కల్పన, ఉద్యోగాల సృష్టి ద్వారా తమ ప్రభుత్వం ఆయన విధానాన్ని అనుసరించిందని తెలిపారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, కొత్తగా నియమించిన 71 వేల మందిలో 29 శాతం మందికి పైగా ఒబిసి కేటగరీకి చెందినవారని తెలియజేశారు. వెనుకబడిన తరగతుల వారి నియామకం యుపిఎ హయాంలో కన్నా మోడీ ప్రభుత్వ హయాంలో 27 శాతం వృద్ధిని నమోదు చేసిందని ఆయన తెలిపారు. సోమవారం నియుక్తుల్లో ఎస్‌సిలు 15.8 శాతం మంది, ఎస్‌టిలు 9.6 శాతం మంది ఉన్నారని జితేంద్ర సింగ్ తెలిపారు.

# నమ్మక ద్రోహానికి పాల్పడుతున్న రేవంత్ ప్రభుత్వం

- నమ్మించి నట్టేట ముంచుతుంది : ఎమ్మెల్సీ కవిత

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్23:** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో రుణాలు తీసుకున్న రైతుల భూములను వేలం వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఖండించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో, అంకోల్ తండా ప్రజలను ఆదుకుంటానని నమ్మించి.. ఇప్పుడు రైతులను అప్పు చెల్లించాలంటూ వేధించడం, రైతులకు రేవంత్ రెడ్డి సర్కారు చేస్తున్న నమ్మక ద్రోహానికి నిదర్శనమన్నారు. ఎన్నికల ముందు ఓ మాట, ఎన్నికలలో గెలిచాక మరో మాట.. ఇదీ రేవంత్ రెడ్డి గారి రెండు నాల్కల ధోరణి అంటూ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'ఎన్నికల ముందు ఓ మాట.. ఎన్నికలలో గెలిచాక మరో మాట.. ఇదీ రేవంత్ రెడ్డి గారి రెండు నాల్కల ధోరణి కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలంలోని మైలారం, దుర్కి, నస్రుల్లాబాద్, మిర్జాపూర్, నాచుపల్లిలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో రుణాలు తీసుకున్న రైతుల భూములను వేలం వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుండటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. రుణాలు మాఫీ చేసి అన్నదాతకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం, డబ్బులు కట్టాలంటూ అంకోల్ తండాలో రైతులపై ఒత్తిడి తీసుకురావడం, బలవంతంగా భూముల వేలానికి ప్రయత్నించడం నియంతృత్వ పాలనను తలపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో, అంకోల్ తండా ప్రజలను ఆదుకుంటానని నమ్మించి.. ఇప్పుడు రైతులను అప్పు చెల్లించాలంటూ వేధించడం , రైతులకు రేవంత్ రెడ్డి సర్కారు చేస్తున్న నమ్మక ద్రోహానికి నిదర్శనం.' అంటూ ట్వీట్ చేశారు.



# మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి వ్యవహారం

- క్వాష్ పిటిషన్లు దాఖలు చేసిన కెసిఆర్, హరీష్ రావు

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్23:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందన్న అంశంపై భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలని కోరారు. మేడిగడ్డ నిర్మాణంలో ప్రమాణాలు పాటించలేదని, దీనివల్ల ప్రజాధనం వృథా అయ్యిందని రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి జిల్లా కోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జిల్లా న్యాయస్థానం జులై 10న కేసీఆర్, హరీశ్‌రావు సహా ఆరుగురికి నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులను సవాల్ చేస్తూ హైకోర్టులో కేసీఆర్, హరీశ్‌రావు తాజాగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై మంగళవారం హైకోర్టు విచారణ చేపట్టనుంది.

# నరేందర్ రెడ్డికి హైకోర్టులో ఊరట




**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్23:** బీఆర్ఎస్ నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. బోంరాస్‌పేట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఓ కేసులో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. లగచర్ల దాడి ఘటనలో అరెస్టయిన నరేందర్ రెడ్డి ఇప్పటికే బెయిల్‌పై బయటికి వచ్చారు. అయితే లగచర్ల దాడి ఘటన కంటే ముందే ఆయనపై బోంరాస్ పేట పోలీసులు మరో కేసు నమోదు చేశారు. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ నరేందర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. సోమవారం ఉదయం విచారణ చేపట్టిన ధర్మాసనం ఆయనకు ముందస్టు బెయిల్ మంజూరు చేసింది. విచారణకు సహకరించాలని, రూ.25 వేల సొంత పూచికత్తు సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రతి సోమవారం పోలీస్ స్టేషన్‌లో హాజరుకావాలని ఆదేశించింది.

# 30న తెలంగాణ కేబినెట్ భేటీ

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్23:** ఈ నెల 30వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. ఈ సమావేశం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.రైతు భరోసా, రేషన్ కార్డుల విధివిధానాలపై, భూమి లేని నిరుపేదలకు నగదు బదిలీపై, యాదగిరిగుట్ట ఆలయ బోర్డుపై కేబినెట్ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.

# వంగరలో నవోదయ విద్యాలయం

(మొదటి పేజీ తరువాయి)

హాజరైన ఫాస్టర్లు , క్రిస్టియన్ ప్రతినిధులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... మీ అందరి ఆశీర్వాదంతో ప్రార్థనలతో తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిందని చెప్పారు. తమ ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకుందని అన్నారు. భవిష్యత్‌లో వచ్చే 4 సంవత్సరాలు ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ మరిన్ని కార్యక్రమాలు చేపట్టేలా ప్రభుత్వానికి ఆశీర్వాదం ఇవ్వాలని కోరారు. హుస్నాబాద్‌లో ఆర్డీవో స్థలాన్ని సేకరించి క్రిస్టియన్ల గౌరవాన్ని పెంచేలా.. వారికి భవన నిర్మాణ స్థలం అప్పగించాలని అన్నారు. మత విశ్వాసం ఏసుప్రభువు ఆలోచన విధానమని ప్రేమ, ఆప్యాయతలతో తమ ప్రభుత్వాన్ని ముందుకు తీసుకుపోతున్నామని తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు పోయేలా ఆశీర్వదించాలని ఆ ప్రభువును వేడుకుంటున్నానని చెప్పారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# ప్రేమజంటను రప్పించి పెళ్లి చేస్తామని ఫోన్

- అర్ధరాత్రి వేళ యువకుడి దారుణ హత్య

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్23:** పారిపోయిన ప్రేమజంటను ఇంటికి రప్పించి అనంతరం యువకుడిని గుర్తు తెలియని యువకులు కత్తులతో పొడిచ చంపారు. ఈ సంఘటన హైదరాబాద్‌లోని బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓల్డ్ బోయిన్‌పల్లి లోపి ఆలీ కాంప్లెక్స్‌లో మహమ్మద్ సమీర్(25) వెల్డింగ్ పనులు జీవనం సాగిస్తున్నారు. గత సంవత్సరం నాచారంలోని ఓ భవనానికి వెల్లిండ్ పనుగులు చేయడానికి వెళ్లాడు. భవనం యజమాని కూతురుతో సమీర్ ప్రేమలో పడ్డాడు. గతంలో ఇద్దరు కలిసి అస్సాంకు పారిపోయి ప్రేమ వివాహం చేసుకున్నారు. ఇద్దరికి ప్రేమ పెళ్లి చేస్తామని యువతి కుటుంబ సభ్యులు చెప్పడంతో హైదరాబాద్‌కు వచ్చారు. అమ్మాయిని తీసుకెళ్లి మరో వ్యక్తితో నిశ్చితార్థం చేయడంతో సమీర్ అడ్డుపడినట్లు సమాచారం. డిసెంబర్ 21న అర్ధరాత్రి సమీర్ ఇంటి బయట కూర్చున్నాడు. కొందరు దుండగులు బైక్‌లపై వచ్చి కత్తులతో సమీర్‌పై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అడ్డుకోవడానికి ప్రయత్నించిడంతో వారిపై కూడా దాడి చేశారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. యువతి కుటుంబ సభ్యులు పరారీలో ఉండడంతో వారిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## చోరీకి గురైన భద్రకాళి వైన్స్

● సుమారు 55 వేల విలువైన మద్యం సీసాలు, 5 వేల రూపాయల నగదు అపహరణకు గురిద ● రాత్రి ఒంటిగంట సమయంలో సంఘటన: తొర్రూర్ ఎస్సై జి ఉపెందర్





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 23:** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని కూరగాయల మార్కెట్ సెంట ర్ సమీపంలో ఉన్న భద్రకాళి వైన్స్ లో భారీ చోరి చోటు చేసు కుంది. వైన్స్ షాప్ నిర్వాహకులు వెల్లడించిన సమాచారం మేర కు చోరులు దుకాణంలోకి ప్రవేశించి సుమారు 55 వేల రూ.ల విలువైన మద్యం సీసాలను, 5 వేల రూపాయల నగదును దొంగలు ఎత్తుకెళ్లినట్లు సీసీ కెమెరాల ద్వారా రికార్డ్ అయిన దృశ్యశ్రవణం ఆధారంగా వైన్ షాప్ నిర్వాహకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై జి ఉపేందర్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాటా ్లడుతూ. సంఘటన స్థలంలో సోమవారం క్లూస్ టీం ను రంగం లోకి దించి ఫింగర్ ప్రింట్లు ఇతర ఆధారాలను సేకరించినట్లు, రాత్రి ఒంటిగంట సమయంలో సంఘటన జరిగినట్లు తెలిపారు. అంతేకాకుండా నిందితులను పట్టుకోవడానికి విచారణను ముమ్మరం చేసి గట్టి ప్రయత్నం చేస్తున్నట్లు వారు తెలిపారు.

## సిద్ధార్థ పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్23:** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ లో సోమవారం ప్రముఖ గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తినేని జయప్రకాష్ మాట్లాడుతూ. శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్ర మేధావి అని విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ వేడుకల్లో పలు రకాల సైన్స్ ఎగ్జిబిట్లు మాథ్స్ ఎక్స్ బిట్లు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. గణిత శాస్త్ర ఉపాధ్యాయులు తోట రమేష్, శారద,ఉపాధ్యాయులు మంజుల, విజయలక్ష్మి, కవిత, కల్పన, కోమల,శ్రావణి, కృష్ణ వేణి, ధనలక్ష్మి, సుధారాణి, ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కూచిరాజ్ పల్లి వాసికి భారత్ విభూషన్ అవార్డు..

**తొలి అక్షరం/మంథని:** రవీంద్రభారతి వేదిక గా విజిఎస్,వల్లూరి ఫౌండేషన్ శ్రీ ప్రగతి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మానవ హక్కుల పరిరక్షణ రోజు సందర్భంగా 4 పుస్తకాలు రాసి 15 పుస్తకాలకు సంపాదకత్వం వహించి 36 సార్లు రక్తదానం చేసినందుకు గాను కవి,రచయిత,వ్యాఖ్యాత డా.దూడపాక శ్రీధర్ కు జాతీయస్థాయి భారత్ విభూషన్ అవార్డు వరించింది. జాతీయస్థాయిలో అవార్డు సాధించడం పట్ల గ్రామ ప్రజలు,స్నేహితులు,కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాఖ్యాత సంస్థల ప్రధాన కార్యదర్శి కాచే కృష్ణవేణి తో పాటు ఎమ్మెల్సీ డాక్టర్ కోదండరాం,జస్టిస్ బోర్గులాంబ మధుసూదన్ సరస్వతి ఉపాసకులు దైవాజ్ఞ శర్మ,మిస్ ఇండియా సువాసిని, సినీ టీవీ యాక్టర్ శ్రీమతి రాధ, డా.అను చౌదరి అధిక సంఖ్యలో కవులు, కళాకారులు, మేధావులు తదితరులు పాల్గొన్నారు.




# సమ సమాజ మార్గ నిర్దేశకులు మాజీ ప్రధాని భారతరత్న దివంగత పివి నరసింహారావు

● 20వ వర్ధంతి సందర్భంగా పూలమాలలతో ఘన నివాళి ● ఘన చరిత్రలో తానో భాగమై చరిత్రని సృష్టించుకున్న ధ్రువతార పీవీ నరసింహారావు ● టివైజిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు,సీనియర్ జర్నలిస్ట్, డాక్టర్ తనుగుల జితేందర్ రావు




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్23:** ఘన చరిత్రలో తానో భాగమై తనకోసం చరిత్రనే మలుచుకున్న ప్రజ్ఞాశీలి, అనుక్షణం వెలుగులుపంచే ధ్రువతారగా వెలుగుతూ ఉమ్మడి రాష్ట్రాల ప్రజల మనసుల్లోనే కాకుండా యావత్ భారతదేశ ప్రజలు చిరకాలం గుర్తుంచుకునే మహానేత మాజీ ప్రధాని, భారతరత్న దివంగత పీవీ నరసింహారావు అని టీవైజె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ తణుగుల జితేందర్ రావు అన్నారు.సోమవారం పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లోని పీవీ ఘాట్ లో ఆయనకు ఘన నివాళులు అర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ముద్దు బిడ్డ మాజీ ప్రధాని, భారతరత్న, దివంగత పివి నరసింహారావు సరళీకృత విధానాలతో ఆర్థిక వ్యవస్థను గట్టెక్కించి, ప్రపంచీకరణ నేపథ్యంలో సంస్కరణలతో దేశానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించిన దార్శనికుడని స్మరించుకున్నారు. అప్పట్లో దేశం ఆర్థిక సంక్షోభం దిశగా వెళుతున్న పరిస్థితుల్లో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి పీవీ నరసింహారావు చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాల ముద్దు బిడ్డగా కీర్తి గడించిన పీవీ చరిత్రలో తన కోసం ఓ ప్రత్యేకతను ఏర్పరచుకున్న ఎంతో గొప్పవారు అని అన్నారు. భారతదేశ ప్రజల కోసం పీవీ కన్న కలలు నిజం కావాలని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.అలానే పాల్గొన్న వారు టీఎస్ డ్రగ్ డైరెక్టర్ అమృత్ రావు,టివైజెఫ్ వైస్ ప్రెసిడెంట్ జీవన్,టి వైజేఎఫ్ జిల్లా మండలాలా జర్నలిస్టులు ఘనంగా నివాళులు అర్పించారు.

# రేవతి కుటుంబానికి ఆర్థిక సాయం 5 కోట్లు రూపాయలు అల్లు అర్జున్ వెంటనే ఆర్థిక సాయం చేయండి

● తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి



**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 23 :** ఇటీవల హైదరాబాద్ పట్టణంలో సంధ్య సినిమా థియేటర్ వద్ద జరిగిన సంఘటన లో శ్రీమతి రేవతి మరియు అతని కుమారుడు తేజ ఇద్దరు గాయపడగ శ్రీమతి రేవతి అక్కడినే మరణించెను ఆమె కుమారుడు తేజ కు వారి తండ్రి భాస్కర్ కిమ్స్ హాస్పిటల్ లో అడ్మిట్ చేయగా అప్పటినుండి ఇప్పటివరకు అతను కోలుకునే పరిస్థితి లేదు భాస్కర్ కుటుంబంలో ఇంత పెద్ద సంఘటన జరిగి వారు ఎంతో వారి కుటుంబం ఇప్పటివరకు కోలుకోలేని పరిస్థితి ఏర్పడింది ఆరోజు పుష్ప-2 సినిమా విడుదల అయిన సందర్భంగా ఆ యొక్క సంధ్య సినిమా థియేటర్ వద్దకు అల్లు అర్జున్ గనుక రాకుంటే ఈ సంఘటన జరగకపోయేది చెప్పి చెప్పకుండా ఆ సంధ్య సినిమా థియేటర్ వద్దకు వచ్చి చేయి ఊపడంతోనే అక్కడ చుట్టుపక్కల ఉన్న సినిమా థియేటర్లలో వద్ద ఉన్న ప్రజలు రోడ్డు మీద ఉన్న ప్రజలు అందరూ ఒకేసారి అక్కడికి చేరుకోవటంతో అక్కడ ఏం చేయాలో తోచకుండా సరైన ఈ సంఘటనకు సినిమా యాక్టర్ అల్లు అర్జున్ బాధ్యత కనుక వెంటనే అల్లు అర్జున్ మానవత్వంతో ఉన్నట్లయితే వెంటనే భాస్కర్ కుటుంబానికి పలకరించవలసిన బాధ్యత సినిమా యాక్టర్ అల్లు అర్జున్ కు లేదా ఇప్పటివరకు ఈ సంఘటన జరగటంతో సంధ్య థియేటర్ వద్ద శ్రీమతి రేవతి మరణించింది మరియు ఆమె కుమారుడు తేజ కిమ్స్ హాస్పిటల్ లో ఇప్పటివరకు ట్రీట్మెంట్ పొందుతూనే ఉన్నాడు అలాంటి సంఘటన బాధ్యత సంధ్య టాకీస్ యజమాని మరియు సినిమా యాక్టర్ పుష్ప టు హీరో అల్లు అర్జున్ కనుక ఇప్పటికైనా అల్లు అర్జున్ మానవత్వం హృదయం ఉన్నట్లయితే ఇప్పటికైనా భాస్కర్ కుటుంబానికి వెళ్లి పలకరించవలసిన బాధ్యత నీపై ఉంది కనుక ఈ సంఘటనకు బాధ్యత నీది కనుక వెంటనే భాస్కర్ కుటుంబానికి 5 కోట్ల రూపాయలు వెంటనే ఆర్థిక సాయం చేసి ఆ కుటుంబానికి ఆదుకోవాల్సిన బాధ్యత నీపై ఉందని తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలియజేశారు ప్రతి సినిమాలో ప్రభుత్వ ఉద్యోగులకు అవమాన పరిచినట్లు సంఘటనలు ఇకముందు ఏ సినిమా డైరెక్టర్ మరియు నిర్మాతగాని పెట్టకూడదు ప్రభుత్వ ఉద్యోగులకు అవమానపరిచినట్లు సంఘటనలు గనుక సినిమాలలో పెట్టి మీ స్వార్థం మీ లాభం కొరకు మీరు గనుక ఇక ముందు ఇలా చేసినట్లయితే ఆ సినిమా మీద మా సంఘం పక్షాన కోర్టులో కేసు వేయడం జరుగుతుందని ఆ సీమా యాక్టర్లకు నిర్మాతలకు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ హెచ్చరించారు మీ యొక్క పుష్ప సినిమాలో ఒక ఐపీఎస్ అధికారి బట్టలు ఊడగొట్టి బరివాతముగా తన ఇంటికి పంపించినట్టయితే అతని కుక్క కూడా అతనిని గుర్తు పట్టనట్టు చేసిన సంఘటన చాలా బాధాకరమైన విషయం అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ పుష్ప సినిమా డైరెక్టర్కు హెచ్చరించారు ఇటీవల టీవీ9 రిపోర్టర్ మీద దౌర్జన్యం చేసిన సినిమా యాక్టర్ మాజీ రాజ్యసభ సభ్యుడు మోహన్ బాబు లాంటి వ్యక్తి ప్రభుత్వ హాస్పటల్ కు వెళ్లి టీవీ9 రిపోర్టర్ వద్దకు వెళ్లి తప్పయింది నన్ను క్షమించండి అని చెప్పి వారి తల్లితండ్రుల వద్ద కూడా క్షమాపణ కోరిన వ్యక్తి సినిమా యాక్టర్ మోహన్ బాబు లాంటి వ్యక్తి నువ్వు నీ సినిమా పుష్పటు ద్వారా జరిగిన సంఘటన భారతదేశంలోనే చర్చించుకోవడం జరుగుతుంది ఇంత జరిగినప్పటికీ అల్లు అర్జున్ సినిమా యాక్టర్ కు కొంచమైనా మానవత్వం లేదా వెంటనే ఇప్పటికైనా భాస్కర్ రేవతి తేజ కుటుంబానికి వెళ్లి క్షమాపణ తో పాటు ఆ కుటుంబానికి పలకరించి నీ వంతు నువ్వు సంపాదించుకున్న కొన్ని కోట్ల రూపాయల నుండి ఒక ఐదు కోట్ల రూపాయలు భాస్కర్ కుటుంబానికి సహాయం చేయవలసిన బాధ్యత మీపై ఉందని తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ సినిమా యాక్టర్ అల్లు అర్జున్ కు విజ్ఞప్తి చేశారు.

# సంక్రాంతి వరకు కాలువలలో నీళ్లు కనిపించాలి

● జనవరి 8వరకు కాలువల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలి ● మెయిన్ కెనాల్, డిస్ట్రిబ్యూటర్ల ద్వారా ఎన్ని చెరువులు నింపగలుగుతామో అన్ని చెరువులు నింపండి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్23:** ఈ రబీ సీజన్ లోనే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని చిట్ట చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని, అందుకు అనుగుణంగా నీటి పారుదల శాఖ అధికారులు పని చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు. జనగామ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గానికి సంబంధించి దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు కింద భూసేకరణ ప్రక్రియ, సిల్ట్ తొలగింపు, యసంగికి పంట పొలాలకు నీరు అందించడం కోసం చేపట్టిన పనుల పురోగతిపై తహసీల్దార్లు, సీఈలు,డీఈలు, ఈఈలు, ఏఈలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నీటి పారుదల శాఖ రీ ఆర్గనైజేషన్ పూర్తి లోపబుయిష్టంగా ఉందని దీనిని మొతంగా రీ కన్స్ ట్రక్షన్ చేయాలని అన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారుల పనితీరు పై ఎమ్మెల్యే కడియం శ్రీహరి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏ అధికారి పరిధిల ఎంత వరకు ఉందో వారికే తెలిసే పరిస్థితి లేదని దీనిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు కింద గల భూసేకరణ ప్రక్రియ సత్వరమే పూర్తికావాలని అధికారులను ఆదేశించారు. ఈ యాసంగిలో పంటలకు అన్ని రిజర్వాయర్ ల కింద ఉన్న చెరువుల్లో నీటిని నింపేందుకు తప్పనిసరిగా కృషి చేయాలని తెలిపారు. రెండో పంట వరకు రైతుల పొలాలకు నీరు అందించాలని, రిజర్వాయర్, చెరువుల్లో ఏర్పడిన గుర్రపు డెక్క, పేరుకుపోయిన చెత్తచెదారాన్ని తొలగించాలని సూచించారు. అశ్వరావుపల్లి రైట్ మెయిన్ కెనాల్, ధర్మసాగర్, నవాబుపేట, ఉప్పుగల్లు, తదితర కెనాల్ పనులను వేగవంతం చేసి, త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. నాలుగు పంపుల ద్వారా రిజర్వాయర్ లలో నీటిని నింపాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నీటిని వృథాగా పోనివ్వొద్దని సూచించారు. జనవరి 8 కల్లా నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలకు నీటిని అందించాలని వెల్లడించారు. అధికారులు సివిల్ వర్క్ లపైనే దృష్టి పెడుతున్నారని, మెయింటనెన్స్ మరియు నీటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అంతకు ముందు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు కింద ఫేస్ - 3 లోని ప్యాకేజీ 6, 7, 8 పునరుద్ధరణ పనుల వారీగా క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ మారుజోడు రాంబాబు, స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, జనగామ, స్టేషన్ ఘనపూర్ ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, యూనిట్ 1, 2ల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ తహసీల్దార్ లు, సీఈలు, డీఈలు, ఈఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**తొలి అక్షరం/గణపురం, డిసెంబర్ 23:** క్రీడల్లో గెలుపోటములు సహజం అని, ఓటమి చెందిన క్రీడాకారులు నిరుత్సాహానికి గురికాకుండా గెలుపొందేందుకు కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మండలంలోని సీతారాంపూర్ గ్రామానికి చెందిన వన్ వర్డ్ వన్ యూనియన్ యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సీతరాంపూర్ షటిల్ ప్రీమియర్ లీగ్ సీజన్ – 2 టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన విన్నర్ టీం కు రూ.10 వేలు, రన్నర్ టీం కు రూ.5 వేల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని అన్నారు.




క్రీడల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యతమిస్తుందని ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే ఆటల పట్ల ఆసక్తిని పెంపొందించుకుని, నైపుణ్యంతో క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు, మానసిక ఉల్లాసం వృద్ధి చెందుతుందన్నారు. అదేవిధంగా గెలుపోటములను సమానంగా స్వీకరించాలని కోరారు. గెలవలేనన్న ఆశ లేనివాడు ఆటకు ముందే ఓడిపోతాడని, ప్రతి క్రీడాకారుడు పట్టుదలతో ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్ మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి రామేశ్వర్ రావు, నాయకులు మార్నేని ఉపేందర్ రావు,సుంకరి సుధాకర్ రెడ్డి,దోమల రాజయ్య,బొల్లెద్ల ప్రభాకర్ రెడ్డి, పిడిశెట్టి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపైన అవగాహన కలిగి ఉండాలి: ఎంపిడివో శ్రీవాణి

**తొలి అక్షరం/చెన్నారావుపేట డిసెంబర్ 23:** జల్లి గ్రామంలో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీవాణి విచ్చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతు ప్రతి ఒక్కరు ఆర్థిక అక్షరాస్యత పైన మరియు బ్యాంక్ లావాదేవీల పైన తప్పకుండ అవగాహన కలిగి ఉండాలి. జల్లి గ్రామ ప్రజలకు కల్పించిన శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలుపుకుంటున్నాను. ఇలాంటి కార్యక్రమాలను మా మండలంలో మరిన్ని గ్రామాలలో నిర్వహించి ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఆమే అన్నారు. అనంతరం యు. బి. ఐ. లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సి వరంగల్ జిల్లా కౌన్సిలర్ భాస్కర చారి మాట్లాడుతూ అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్




అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్డి /ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ దూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ–వాల్లేట్స్, యూ. పి. ఐ/ యూ. ఎస్. ఎస్. డి,/ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, ఆర్. బి – ఐ. ఒ. ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్. ఇ. ఎఫ్. టి, ఆర్. టి. జి. ఎస్, ఐ. ఎం. పి. ఎస్, బి. బి. పి. ఎస్, ఎన్.ఇ. టి. సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం చెన్నారావుపేట ఎస్. బి. ఐ. బ్రాంచ్ మేనేజర్ మోహన్ కాంత్ మాట్లాడుతు సైబర్ మోసాల పట్ల ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని మరియు డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వీరన్న, సి. సి. మంజూల మరియు సంస్థ ఫీల్డ్ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్.ముబీన్ ఖాన్, మహిళా సంఘ ప్రతినిధులు వి. ఓ.లు సుజాత, అనిత, లక్ష్మి, సి. ఎ. లు పూజశ్రీ, నాగ జ్యోతి, తిరుపతి సంస్థ ఫీల్డ్ అఫీసర్స్ సౌజన్య, కీర్తన, కళాకారులు సాంబరాజు, రాజేందర్, స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు, యువకులు, వ్యాపారులు మరియు బ్యాంక్ ఖాతా దారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యం...

- బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నీశిధర్ రెడ్డి



**తొలి అక్షరం/గణపురం:** బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నీశిధర్ రెడ్డి అన్నారు. భూపాలపల్లి జిల్లా బిజెపి సంస్థాగత పర్వం (2024) కార్యక్రమంలో భాగంగా మండలంలోని చెల్పూర్ బుర్ర కాయలగూడం, గాంధీనగర్, కర్కపల్లె గ్రామంలో బూత్ నెంబర్ 122 చెల్పూర్ 123, 124, 125, 126, 128, 129, 146 బుర్రకాయల గూడెం, 151 గాంధీ నగర్, 152 కర్కపల్లి బూత్ కమిటీలను బిజెపి సభ్యత నమోదు మండల కన్వీనర్ నవీన్ రావు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ అధ్యక్షులు ఏడు నూతుల నిశీదర్ రెడ్డి, మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి చదువు రామచంద్రా రెడ్డి, జిల్లా సభ్యత్వ ప్రముఖ జన్నే మొగిలి హాజరయ్యారు. ముందుగా నూతనంగా బూత్ అధ్యక్షులుగా, బూత్ కమిటీ ఎన్నికైన సభ్యులకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారికి బిజెపి జిల్లా అధ్యక్షులు నిశిధర్ రెడ్డి వారికి నియామకపత్రం అందజేసి శాలువతో సత్కరించారు. వారు మాట్లాడుతూ... విలువలు, సిద్ధాంతాలకు కట్టుబడిన పార్టీ సాధారణ కార్యకర్తను కూడా సమున్నత స్థానానికి చేర్చే పార్టీ,బిజెపి సభ్యత్వం అసలైన భారతీయ వారసత్వం అని అన్నారు. తెలంగాణలో బీజేపీ 40 లక్షల సభ్యత్వలతో, అనూహ్య స్పందన వచ్చిందని, వ్యక్తులకు జేజేలు కొట్టే వాళ్ళు కాదు బీజేపీ సింద్ధాంతానికి జేజేలు పలికే సైనికులు అని కొనియాడారు. రాబోయే రోజుల్లో పార్టీని ముందుండ్డి నడిపించాలని కోరారు. మండలంలో గతములో కంటే ఇప్పుడు పార్టీ 3000 సభ్యత్వం లు పూర్తి చేసుకోని పార్టీ మరింత బలపడింది అని జిల్లా సభ్యత్వ నమోదు కన్వినర్ జన్నే మొగిలి సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భాస్కర రావు, నూతన బూత్ సభ్యులు రమేష్, ప్రధాన కార్యదర్శి శ్రీపతి గణేష్,కాశెట్టి సాయి, సందీప్, చందా అశోక్, రేణుకుంట్ల శంకర్, దూడపాక సతీష్, హేమంత్, కంకణాల వంశీ, సాయి కృష్ణ, కూకట్ల నరేందర్, గౌడ వంశీ, జనగాం మహేష్, మర్రి కుమార్, తుమ్మల నరేష్, గుజ్రాట్ బాబు, రేపాక సంతోష్, రేపాక రఘు, వడ్డెం రాజశేఖర్, డాకూరి కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 38వ ఆల్ ఇండియా లెవెల్ ఓపెన్ కరాటే అండ్ కుంగ్ ఫు ఛాంపియన్షిప్ పోటీలు

- కుంట్ల రామ్ రెడ్డి గార్డెన్ వేదికగా జరగనున్న ఛాంపియన్షిప్ పోటీలు
- జనవరి 5, 2025 ఆదివారం నాడు యాదవ్ బుడోకాన్ కరాటే క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో కరాటే, కుంగ్ ఫు పోటీలు
- ఉమ్మడి పాలమూరు ఎంపీ డీకే అరుణ చేతుల మీదుగా బ్రోచర్ విడుదల
- బ్రోచర్ విడుదల కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకుడు వంశీకృష్ణ



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్23:** జనవరి 5, 2025 ఆదివారం రోజు జరగనున్న 38వ ఆల్ ఇండియా లెవెల్ ఓపెన్ కరాటే మరియు కుంగ్ ఫు ఛాంపియన్షిప్ పోటీలకు సంబంధించిన బ్రోచర్ ను ఉమ్మడి పాలమూరు ఎంపీ డీకే అరుణ విడుదల చేశారు. స్వర్గీయ గ్రాండ్ మాస్టర్ మల్లేష్ యాదవ్ జ్ఞాపకార్థం, యాదవ్ బుడోకాన్ కరాటే క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో 38వ ఆల్ ఇండియా లెవెల్ ఓపెన్ కరాటే, కుంగ్ ఫు ఛాంపియన్షిప్ పోటీలు జరగనున్నట్లు చీఫ్ ఆర్గనైజర్ ఎస్. సాయినాథ్ తెలిపారు. ఇలాంటి ఇండియా లెవెల్ పోటీలు షాద్నగర్ పట్టణంలో నిర్వహించడం ఇదే ప్రథమమని, ఈ పోటీలకు వివిధ రాష్ట్రాల నుంచి కరాటే మరియు కుంగ్ ఫు శిక్షకులు, మరియు విద్యార్థులు హాజరుకానున్నట్లు, షాద్నగర్ బైపాస్ లోని కుంట రాంరెడ్డి గార్డెన్ వేదికగా ఈ పోటీలు నిర్వహించనున్నట్టు చీఫ్ ఆర్గనైజర్ సాయినాథ్ తెలిపారు. బ్రోచర్ విడుదల కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ, మాస్టర్ సాయినాథ్, ఉత్తేజ్ వినయ్ లు పాల్గొన్నారు.



## గురువు కుటుంబానికి ఆర్థిక చేయూత అందించిన విద్యార్థులు



**తొలి అక్షరం/చెన్నారావుపేట డిసెంబర్ 23:** సిద్ధార్థ గురుకుల పాఠశాల లోపనిచేస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదం లో మరణించిన జక్కుల జగదీశ్వర్ కుటుంబానికి సిద్ధార్థ స్కూల్ 2007 SSC బ్యాచ్ కి చెందిన విద్యార్థులు ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. కందిక ప్రవీణ్ కుమార్, ముకుంద్, కార్తీక్, వంశీ,మొగిలి అన్వేష్ రెడ్డి పాల్గొన్నారు.

## సీఎండీని కలిసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్23:** షాద్ నగర్ శాసనసభ్యుడు వీర్లపల్లి శంకర్ సోమవారం హైదరాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్ మరియు మెనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) ముషరఫ్ అలీ ఫరూకీని కలిసి షాద్ నగర్ నియోజకవర్గంలో పలు విద్యుత్ సమస్యలపై, ఎలక్ట్రిసిటీ సిబ్బంది కొరత, నూతన సబ్‌స్టేషన్ ఏర్పాట్లపై , బడ్జెట్ కేటాయింపుల పై చర్చించారు. అతి త్వరలో అన్ని సమస్యలను పరిష్కరిస్తానని సీఎండీ తెలిపారు.

## బీఎస్పీ శాంతియుత నిరసన విజయవంతం చేద్దాం

- బీఎస్పీ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు బుర్రి సాగర్




**తొలిఅక్షరం/నర్సంపేట డిసెంబర్ 23:** పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా అంబేద్కర్ పై మాట్లాడిన మాటలకు నిరసనగా బిఎస్పి జాతీయ అధ్యక్షురాలు మాయావతి పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ సూచన అనుసారం హనుమకొండ జిల్లాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ఈనెల 24 ఉదయం 10 గంటలకు శాంతియుత నిరసన రోడ్డు షో చేస్తూ వరంగల్ జిల్లా కలెక్టర్ కి నివేదిక ఇవ్వాలి కావున వరంగల్ జిల్లా బహుజన నాయకులు అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించుటకు ప్రతి ఒక్కరూ సభ్యులు రావాలని పిలుపునివ్వడం జరిగింది.

## ఇందిరమ్మ మోడల్ ఇల్లు నమూనా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**తొలిఅక్షరం/బయ్యారం, డిసెంబర్ 23:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం లోని స్థానిక ఎంపీడీఓ ఆఫీస్ దగ్గర ఈరోజు జరిగిన కార్యక్రమంలోని ఎమ్మెల్యే కొరం, కనకయ్య పాల్గొని ఇందిరమ్మ మోడల్ ఇల్లు నమూనాను రూమ్ యొక్క కొలతలను పరిశీలించి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం, కనకయ్య అర్హులైన ప్రతి పేదవారికి ఇంద్రమ్మ ఇల్లు ఇవ్వడం అది కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యమవుతుందని ఆయన అన్నారు, మార్కెట్ కమిటీ ఉపధ్యక్షులు బీజ్జా, వెంకటేశ్వర్లు సొసైటీ చైర్మన్ మూల, మధుకర్ రెడ్డి ఎంపీడీఓ. ఎమ్మార్వో డైరెక్టర్ లు తీరుమల, ప్రభాకర్ రెడ్డి, వేల్పుల శ్రీను,చేరుకు పల్లి,నాగమణి ఎస్టి సెల్ బయ్యారం అధ్యక్షులు భూక్యా, రవి నాయక్మహిళా మండల అధ్యక్షులు తగిర, నిర్మల రెడ్డి దేవేశ్వర్రావు. బోడ రమేష్ షేక్ బాబా, వెంకటపతి, సంపత్ గుగులోత్ మంగీలాల్, కృష్ణ, మధుకర్ రాజు.కోడి శ్రీను. వల్లలా వెంకన్న. తేజవత్ రవీందర్. గుగులోత్ సురేష్. భాదవత్ ఆదిత్య కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు, బానోత్ రాము నాయక్ బ్రదర్స్ ప్రజా ప్రతి నిధులు పాల్గొన్నారు



# ప్రజలకు మెరుగైన విద్యుత్తు సేవలు అందించండి

**● షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ● సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలి ● షాద్ నగర్ నియోజకవర్గ విద్యుత్ శాఖ సమీక్షా సమావేశం**





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్23:** షాద్ నగర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ప్రజలకు ఇలాంటి విద్యుత్ అసౌకర్యాలు ఏర్పడకుండా ఎప్పటికప్పుడు సత్వర చర్యలు తీసుకోవాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశించారు. సోమవారం షాద్ నగర్ ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ డీఈ శ్యాంసుందర్ రెడ్డి, షాద్ నగర్ ఏడి సత్యనారాయణ, కొత్తూరు ఏడి రవీందర్, ఏఈలు రమేష్ గౌడ్, శ్రీధర్, ఈశ్వర్, వినోద్, షణ్ముఖ రెడ్డి, రవికుమార్ తదితర సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఆరు మండలాలు ఆయా గ్రామాలలో విద్యుత్ సౌకర్యాలు సమంజసంగా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ మెటీరియల్ కొరత ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. వ్యవసాయానికి నాణ్యమైన కరెంటు అందించాలని రాయబోయే వ్యవసాయ సీజన్ లో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని సరిచేయాలని కోరారు. ముఖ్యంగా లో వోల్టేజ్ సమస్య ఉంటే దానిని అధిగమించాలని తెలిపారు. పట్టణాలు పల్లెలు ఏ ప్రాంతాల్లోనైనా విద్యుత్తు కొరత లేకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో విద్యుత్ శాఖలో 136 మంది సిబ్బంది అవసరం ఉందని అయితే 52 మంది మాత్రమే సిబ్బంది ఉన్నారని మిగతా స్థానాల్లో సిబ్బంది భర్తీకు కృషి చేయాలని విద్యుత్ అధికారులు ఎమ్మెల్యే శంకర్ దృష్టికి తెచ్చారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండలో మార్కెట్ చైర్మన్ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా స్థానిక భవాని కాటన్ మిల్లులో ముఖ్య అతిది గా విచ్చేసి రైతులను సన్మానించిన నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి జాతీయ రైతు దినోత్సవం ను పురస్కరించుకొని భవాని కాటన్ ఇండస్ట్రీస్ కు పత్తి తెచ్చిన రైతులు శ్రీమతి తేజవత్ మంజుల , గ్రామం మడిపల్లి. భూక్యా రాజు గ్రామం జెల్లీ మరియు యాసం సాంబయ్య గ్రామం అప్పలరావ్ పేట లకు స్థానిక మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి శాలువా కప్పి స్వీట్స్ పంచడం జరిగినది. ఈ కార్యక్రమం లో మార్కెట్ కార్యదర్శి సి,హెచ్ కృష్ణ మీనన్ రావు, డైరెక్టరర్స్ రావుల మైపాల్ రెడ్డి, దొడ్డ విజయ్ , నంగునూరి శివయ్య రైతు సోదరులు మరియు దాడువాయి బైరు నర్సయ్య మిల్లు గుమస్తాలు పాల్గొన్నారు.

## వినియోగ విద్యపై అవగాహన పొందాలి

**● గౌతమి విద్యానికేతన్ హైస్కూల్‌లో వినియోగదారుల సదస్సు**



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని స్టూడెంట్ కన్స్యూమర్ క్లబ్ ఏర్పాటు, పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు వినియోగ విద్య పై అవగాహన పెంచుకోవాలని కన్స్యూమర్స్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూర్గుపల్లి శ్రవణ్ కుమార్, జిల్లా వినియోగ సమాచార కేంద్రం (డిసిఐసి) అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలోని గౌతమీ విద్యానికేతన్ హై స్కూల్ లో సోమవారం జాతీయ వినియోగదారుల వారోత్సవాలను పురస్కరించుకొని, వినియోగదారుల చైతన్య సదస్సు నిర్వహించారు. డిజిటల్ విధానము– వర్చువల్ విచారణల ద్వారా వినియోగదారుల న్యాయ పాలన అనే అంశంపై డిసిఐసి ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని కరస్పాండెంట్ అంతుల మురళీధర్, ప్రిన్సిపల్ అనంతుల కల్పన , విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగెల్లి సారంగం లతో కలిసి ఆవిష్కరించారు. పాఠశాల ప్రిన్సిపల్ అనంతుల కల్పన అధ్యక్షతన జరిగిన సమావేశానికి కన్స్యూమర్స్ ఫోరం ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో కరస్పాండెంట్ అనంతుల మురళీధర్ ఆధ్వర్యంలో స్టూడెంట్ కన్స్యూమర్ క్లబ్ ను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో సీసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చైతన్యవంతులైతే వారి తల్లిదండ్రులు సమాజంలోని ఇరుగుపొరుగు వారిని కూడా చైతన్య పరచడం సులభమన్నారు. ప్రతి ఒక్కరు వినియోగదారుల హక్కులు, బాధ్యతలు తెలుసుకొని ముందుకు సాగాలన్నారు. ఆకర్షణీయమైన ప్రకటనలు, ప్యాకింగ్ కవర్లు చూసి మోసపోవద్దని, వస్తువుల నాణ్యతను పరిశీలించి కొనుగోలు చేయాలన్నారు. డి సి ఐ సి అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ కొనుగోలు సమయంలో విధిగా రసీదు పొందాలన్నారు. వస్తువుల సేవలు నాణ్యత విషయంలో నష్టపోయిన సందర్భంలో రసీదు ఆధారంగా పరిహారం పొందడం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగెల్లి సారంగం మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ కొరకు ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## జావెలిన్ త్రోలో సిల్వర్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైన ఆర్, డి, ఎఫ్ రెడ్లవాడ విద్యార్థి



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామంలోనున్న ఆర్డిఎఫ్ రెడ్లవాడ హైస్కూల్ కు చెందిన 9వ తరగతి విద్యార్థి బి. అశోక్, సీ ఎం కప్ టోర్నమెంట్ జిల్లా స్థాయిలో ఈనెల 18న, జరిగిన జూనియర్ జావలిన్ త్రో విభాగంలో మంచి ప్రతిభను కనబరిచి 27.65 మీటర్లు విసిరి, జిల్లా స్థాయిలో రెండవ స్థానం పొంది సిల్వర్ మెడల్ సాధించాడు. రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. మరియు వాలీబాల్, కబడ్డీలో కూడా 8 వ, 9 వ, తరగతుల విద్యార్థులు మండల స్థాయి సర్టిఫికెట్ పొందడం జరిగింది, ఈ సందర్భంగా విజేతలను ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సి.హెచ్. చేరాలు, ఇన్చార్జులు రవి,రాజు పిఈటి. నాగేశ్వర్, ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

## కామ్మెల్లి కార్తిక్ మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించిన సొంటి రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 23:** నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కాంపెల్లి క్రాంతి కుమార్ అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించిన నర్సంపేట పి సి సి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు ఈదునూరి సాయి కృష్ణ,నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, ఈదునూరి దిలీప్ పోలిశెట్టి భాను,ఈదునూరి ప్రభాకర్, ఎండి పాషా,తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఈసం భద్రమ్మ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**● మీ కుటుంబానికి నేను కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటామని తెలిపిన ఎమ్మెల్యే కోరం కనకయ్య**





**తొలి అక్షరం/బయ్యారం, డిసెంబర్ 23:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఈసం భద్రమ్మ కుమారుడు ఇటీవల మరణించడం జరిగింది కావున వారి కుటుంబాన్ని కలిసి నీకు ఎప్పుడూ అన్నదండగా ఉండాలని అదేరపడొద్దని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మూల,మధుకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భూక్యా, ప్రవీణ్ నాయక్ గ్రామ అధ్యక్షులు కారుపోతుల, రామ్మూర్తి బొమ్మ కంటి,రాంబాబు బోడా సాయికృష్ణ , గట్టు శ్రీనివాస్, ధారా రఘుపతి, మీసం రామ్మూర్తి, మిస్ రాజాలు, స్వరూప, కోటేష్, దారం వీరాంకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్‌కు 137వ జయంతి

**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 23:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని విజ్ఞాన భారతి విద్యాలయం లోని చింత నెక్కొండ నందు గణిత శాస్త్ర దినోత్సవం ను పురస్కరించుకొని, భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ 137వ, జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. విజ్ఞాన భారతి విద్యాలయం కరెస్పాండెంట్ ,ప్రిన్సిపాల్ అక్కినపెల్లి సతీష్ కుమార్ రామాంజన్ చిత్రపటానికి టీచర్స్, విద్యార్థుల సమక్షంలో పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. కార్యక్రమంలో అక్కినపల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ శ్రీనివాస రామాంజన్ 22 డిసెంబర్ 1887 సంవత్సరం కోమలతమ్మాల్,కుప్పుస్వామి దంపతులకు జన్మించాడు. మరియు 26 ఏప్రిల్ 1920 సంవత్సరంలో మరణించాడు. శ్రీనివాస రామాంజన్ అతి చిన్న వయసులోనే అపారమైన మేధస్సుతో ప్రపంచ శిఖరాలపై భారతదేశం కీర్తిని చాటి చెప్పిన మేధావి, దాదాపుగా 3900 గణిత సమీకరణాలను కనుగొన్నాడు. అందుకే మన దేశం ప్రతి సంవత్సరం ఆయన జన్మదిన పురస్కరించుకొని గణిత శాస్త్ర దినోత్సవం గా జరుపుకోవడం జరుగుచున్నది, కావున విద్యార్థులందరూ రామాంజన్ని ఆదర్శం తీసుకొని గణిత శాస్త్రంలో నైపుణ్యతను పెంపొందించుకొని శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎదగాలన్నారు. రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులు తయారు చేసిన గణిత ఫార్ములాల చార్టులలో నైపుణ్యత కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎగ్జామినేషన్ ఇన్చార్జిలు గణిత శాస్త్రాన్ని బోధించే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సరిత, లత, గణిత శాస్త్ర ఎగ్జిబిట్లను నిర్వహించినటువంటి విద్యార్థిని విద్యార్థులు , విజ్ఞాన భారతి విద్యాలయం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినందుకు గాను ప్రధాన ఉపాధ్యాయులు అక్కినపల్లి రజిత– సతీష్ కుమార్ ప్రతి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు, విద్యార్థిని విద్యార్థులు ఈ గణిత దినోత్సవ దినోత్సవ వేడుకల ల్లో చాలా చురుకుగా చకాచక్యంతో పాల్గొన్నారు.



## బయ్యారంలోని హాస్టల్, హాస్పటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్





**తొలి అక్షరం/బయ్యారం, డిసెంబర్ 23:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్‌లి బయ్యారం మండల కేంద్రం లోని కేజీవీబీ, ఎస్సీ బాయ్స్ హాస్టల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండలంలోని నామాలపాడులో ఉన్న ఈఎంఆర్ఎస్, లను ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆయన వసతి గృహల లోని డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, క్లాస్ రూమ్స్, స్టడీ రూమ్స్, స్టోర్ రూమ్స్, పరిసరాలను పరిశీలించారు,డైట్ మెనూ ప్రకారము నాణ్యమైన, రుచికరమైన, భోజనం అందించాలని,పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య వైద్యం అందించాలని సూచించారు, వసతి గృహాలలో రాత్రి సమయాలలో విద్యుత్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని డోర్లకు మేష్ సిద్ధం చేయాలని, టాయిలెట్స్ కిచెన్ షెడ్స్, ఎప్పటికప్పుడు సానిటేషన్ చేసి పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు, భోజనం సిద్ధం చేసే సిబ్బంది పరిశుభ్రత పాటించాలని కోరారు, అన్ని వసతి గృహాలలోని విద్యార్థిని, విద్యార్థులకు భోజనం వైద్యం లలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అన్ని సబ్సిడీల ద్వారా క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, సీజనల్ వ్యాధులు, రాకుండా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్య కార్యకర్తల చేత షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు,కలెక్టర్ వెంట స్థానిక తాహసిల్దార్ బి.విజయ , ఎంపీడీవో విజయలక్ష్మి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా పీవీ నరసింహారావు 20 వర్ధంతి వేడుకలు

**● ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశా నిర్దేశం చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు ● కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 23:** ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశా నిర్దేశం చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు 20వ వర్ధంతి వేడుకలను సోమవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పీవీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా సోమ రాజశేఖర్ మాట్లాడుతూ. అనర్గళంగా 17 భాషలు మాట్లాడగలిగిన బహుముఖ ప్రజ్ఞాశాలి బహుబాషా కోవిదుడు ఆర్థశాస్త్రం,చరిత్ర,చట్టం, రాజకీయాలు, కళలు లాంటి రంగాలలో పట్టున్న వ్యక్తి ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ 4 వ ముఖ్యమంత్రి గా విశేష సేవలందించిన తెలంగాణ ముద్దుబిడ్డ అని కొనియాడారు. ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడే 1972 లో భూసంస్కరణలు చేపట్టి భూస్వామ్య వ్యవస్తను రూపుమాపి దున్నేవాడికే భూమి అని పిలుపునిచ్చారని, పీవీ హాయంలోనే దేశంలోనే మొదటిసారి పేద విద్యార్థులకు గురుకుల విద్య ను ప్రారంబించారని,దేశం కష్టాల్లో ఉన్నప్పుడు ప్రధాని గా పగ్గాలు చేపట్టి దేశ ఆర్థిక వ్యవస్థను సంస్కరణలతో గాడిన పెట్టిన మాహా మేధావి,పార్టికి కష్ట కాలంలో అండగా,అధిష్టానానికి విధేయుడిగా ఉన్నాడని, భాబ్రి మసీదు వివాదం 1991 ఆర్థిక మాంద్యం,మహారాష్ట్ర లో బారీ భూకంపం లాంటి సంఘటనల ను సమర్దవంతంగా ఎదుర్కొన్నన్న వ్యక్తి పివి నరసింహ రావు అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ నర్మాటి గజానంద్,మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు జలీల్,కాంగ్రెస్ నాయకులు హనుమాండ్ల నరేందర్ రెడ్డి,ధరావత్ సోమన్న,గంజి ప్రసాద్ రెడ్డి,నల్లపు రాజు,దొంగరి శంకర్,కిషన్ యాదవ్,ముద్దసాని సురేష్, వెంకన్న యాదవ్, మహేష్ యాదవ్,ఉపేందర్ రెడ్డి,వెలుగు మహేశ్వరి, మనోహర్,మధు, చిదిరాల రవి, కుమార్,వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ దేశానికే అన్నం పెట్టే రైతు మన దేశానికే వెన్నెముక

**● లైన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వినాయక ఫ్రెండ్స్ వారి ఆధ్వర్యంలో రైతులని సన్మానించిన క్లబ్ అధ్యక్షులు లయన్ పద్మం యాదగిరి**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 23:** ఈ దేశానికే అన్నం పెట్టే రైతు మన దేశానికే వెన్నెముక అని క్లబ్ అధ్యక్షులు లయన్ పద్మం యాదగిరి అన్నారు.లైన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వినాయక ఫ్రెండ్స్ వారి ఆధ్వర్యంలో సోమవారం తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ లో రైతుల దినోత్సవం సందర్భంగా రైతులని సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు లయన్ పద్మం యాదగిరి మాట్లాడుతూ..వారు ఈ దేశానికి ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయడం లో ముందుండి ఈ దేశానికే అన్నం పెట్టే రైతు మన దేశానికి వారు చేసే సేవ వారు చేసే ఉత్పత్తులతో ఈ దేశం ముందుకు పోతుంది అలాంటి రైతులని మనము ఈరోజు రైతు దినోత్సవం సందర్భంగా వారిని సన్మానించడం మాకు సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్లబ్ లయన్ ప్రధాన కార్యదర్శి చిలకమారి రామచంద్రయ్య, కోశాధికారి లయన్ తల్లాడ హీరాదర్,లయన్ బిజ్జాల సోమయ్య,లయన్ రేగూరి శ్రీనివాస్, వ్యవసాయ కమిటీ సిబ్బంది ఏకాంబరం, సురేష్, బాలు నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు

## సెమీ క్రిస్మస్ వేడుకకు 25 కేజీల బియ్యం అందించిన కాంగ్రెస్ నాయకుడు సపవత్ రాందాస్

**● మనసున్న మహనీయుడు మానవత్వాన్ని చాటు చెప్పిన నాయకుడు సపవత్, రాందాస్ ● అందరికీ ఆప్యాయత మిత్రుడు మనసున్న గొప్ప మహనీయుడు:సపవత్, రాందాస్**



**తొలి అక్షరం/బయ్యారం డిసెంబర్ 23:** మహబూబాబాద్ జిల్లాబయ్యారం మండలం సింగారం గ్రామంలోని ఏసుక్రీస్తు కల్వరి జయం మందిరం కు సెమీ క్రిస్మస్ సందర్భంగా 25 కేజీల బియ్యం అందజేసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సపవత్,రాందాస్ నాయక్, మాట్లాడుతూ సెమీ క్రిస్మస్ వచ్చేటువంటి వారికోసం అన్నదాన కార్యక్రమానికి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గంగావత్,గోపాల్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు గంగావత్, రవి నాయక్, చాట్ల వెంకన్న, చెరుకుపల్లి రవి, గంగవత్ రాంకీ, కొండ్ర వెంకన్న, అఫ్జల్, రాములు, మరియు సింగారం గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్లలో క్రిస్మస్ వేడుకలు







**తొలి అక్షరం/దంతాలపల్లి డిసెంబర్ 23:** మహబూబాబాద్ జిల్లా, దంతాలపల్లి మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్లలో ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన, తెలుగు ఉపాధ్యాయురాలు ఎం సునీత ఆధ్వర్యంలో ముందస్తుగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ కరుణామయుడు అయిన ఏసు క్రీస్తు జననం, తన జీవిత విశేషాలు, తన బోధనలోని నైతిక విలువలను తెలియ చేస్తూ, ఏ విధంగా సమాజంలో జీవనం గడపాలో ప్రేమ, దయ క్షమించే గుణం ఉండాలో, బైబిల్ లోని కథలు వివరించారు. ఈ సందర్భంగా పిల్లలు ప్రదర్శించిన క్రీస్తు జననం నాటిక, పిల్లలు పాడిన పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, రమేష్, ప్రేమ్ కుమార్, రామయ్య, సాయి కుమార్, రోషిణి, యాక స్వామి, రిచిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి



**తొలి అక్షరం/పెద్దవంగర, డిసెంబర్ 23:** మండలంలోని వడ్డేకొత్తపెల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు టీచర్స్ ఆధ్వర్యంలో టీచర్స్ క్లబ్ సిగ్నేచర్ ప్రాజెక్ట్ ద్వారా ఆల్ ఇన్ వన్ పుస్తకాలు పంపిణీ లో భాగంగా జడ్పిహెచ్ఎస్ పాఠశాల లో క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ అధ్యక్షతన పాఠశాల లో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వెలిదే సురేష్ కుమార్ - సంధ్యారాణి ఆర్థిక సహకారంతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఎగ్జామ్ మెటీరియల్ మరియు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన లయన్స్ క్లబ్ ఎఫ్.డబ్ల్యు సి డాక్టర్ వేలూరి శారద గారుమాట్లాడుతూ అవసరార్థులకు , అన్నార్తులకు సేవ చేయడం అభినందనీయమని, విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థితిలో ఉండాలని అన్నారు , విద్యార్థులకు పదో తరగతి పరీక్షలు ఎలా ఎదుర్కోవాలనే అంశంపై సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ మాట్లాడుతూ విద్యార్థులకు మెటీరియల్ అందించిన వెలిదే సురేష్ కుమార్- సంధ్యారాణి దంపతులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, టీచర్స్ క్లబ్ సేవే మార్గం సేవే లక్ష్యంతో పనిచేస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతిలో ఉత్తమ ఫలితాల సాధన కోసం టీచర్స్ క్లబ్ విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ అందజేస్తుందని, విద్యార్థులు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ ను ఉపయోగించుకుని మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో దాత వెలిదే సురేష్ కుమార్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు ఉత్తమ ఫలితాల సాధన కోసం విలువైన సలహాలు సూచనలు అందించి, విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శేషవల్లి టీచర్స్ క్లబ్ మా పాఠశాలకి మెటీరియల్ అందించడం పట్ల ధన్యవాదాలు తెలియజేశారు, మాట్లాడుతూఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతల సురేష్, క్లబ్ ప్రధాన కార్యదర్శి వెలిదే సురేష్ కుమార్, క్లబ్ పూర్వ అధ్యక్షులు రాయపల్లి యాకయ్య, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ ఇల్లందుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**● చేసిన AMC వైస్ చైర్మన్, దంతాలపల్లి మండల అధ్యక్షులు భట్టు నాయక్**

**తొలి అక్షరం/దంతాలపల్లి డిసెంబర్ 23:** సోమవారం రోజు దంతాలపల్లి మండలంలోని గున్నేపల్లి మరియు రిపోని గ్రామాలకి చెందిన పోన్నల మహిపాల్ రామయ్య,తండ రాధ శ్రీనివాస్, గద్దెల ముత్తిలింగమ్మ రామస్వామి, సాధు సురేష్ రామయ్య మరియు పంగిడ్ల లలిత మల్లయ్య లకు ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రాంచంద్రునాయక్ సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన AMC వైస్ చైర్మన్ , దంతాలపల్లి మండల అధ్యక్షులు భట్టు నాయక్,జిల్లా నాయకులకు మద్దుల రాంరెడ్డి, తండ రాములు,వెంకటనారాయణ గౌడ్.Sk జానిపాషా,దంతాలపల్లి మాజీ ఎంపిటిసి నెమ్మది యాకన్న,మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్,యూత్ నాయకులు,అజయ్,సంపత్, గున్నెపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి,సుమన్,దేషగానిఆశోక్ గౌడ్,పోన్నల వెంకన్న,మద్దుల మహిపాల్,మద్దిరాల సురేష్,దేషగాని మల్లేష్,అల్లి ఉమేష్,మరియు తదితరులు పాల్గొన్నారు.





## గ్రూప్-4లో రెవెన్యూ శాఖలో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన గున్నెపల్లి గ్రామానికి చెందిన మిడతపెల్లి స్వప్న

**తొలి అక్షరం/దంతాలపల్లి డిసెంబర్ 23:** దంతాలపల్లి మండలంలోని గున్నెపల్లి గ్రామానికి చెందిన మిడతపెల్లి స్వప్న గ్రూప్-4 లో జిల్లా రెవెన్యూ శాఖలో ప్రభుత్వ ఉద్యోగం సాధించినందున దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులచే సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో AMC వైస్ చైర్మన్ , దంతాలపల్లి మండల అధ్యక్షులు భట్టు నాయక్, జిల్లా నాయకులకు మద్దుల రాంరెడ్డి, తండ రాములు,వెంకటనారాయణ గౌడ్,Sk జానిపాషా,దంతాలపల్లి మాజీ ఎంపిటిసి నెమ్మది యాకన్న,మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్,యూత్ నాయకులు,అజయ్,సంపత్, గున్నెపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి,సుమన్,దేషగానిఆశోక్ గౌడ్,పోన్నల వెంకన్న, మద్దుల మహిపాల్, మద్దిరాల సురేష్,దేషగాని మల్లేష్,అల్లి ఉమేష్,మరియు తదితరులు పాల్గొన్నారు.

## వేద గణిత పోటీలలో ప్రోబెల్ విద్యార్థుల ప్రతిభ




**తొలి అక్షరం/గణపురం, డిసెంబర్ 23:** వరంగల్ జిల్లాలోని పరకాలలో జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా ఆదివారం జరిగిన జోనల్ స్థాయి అబాకస్,వేద గణిత పోటీలలో మండల కేంద్రంలోని ప్రోబల్ మోడల్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి ర్యాంకులు సాధించారు. వేద గణిత పోటీలలో స్టార్ జూనియర్స్ లో ఎం అద్వైత్ సెకండ్ ప్రైస్, జూనియర్ లెవెల్ లో ఎస్.కె సమీనా థర్డ్ ప్రైస్, సీనియర్ లెవెల్ లో జి రాజేష్ థర్డ్ ప్రైస్ సాధించారు. విజేతలకు నిర్వాహకులు ప్రమోద్ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల ఆవరణలో అబాకస్,వేద గణిత పోటీలలో గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ, కరస్పాండెంట్ పి శివశంకర్, డైరెక్టర్స్ యల్ యాదగిరి, జగన్, టీచర్స్ ఎం సుష్మ, ఎం స్వేచ్ఛారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 15వ జాతీయ చౌక్ బాల్ పోటీలను ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్23:** షాద్ నగర్ పట్టణం లోని మరియ రాణి స్కూల్ ఆవరణలో తెలంగాణ చౌక్ బాల్ ఫెడరేషన్ ఆదర్యంలో నిర్వహిస్తున్న 15 వ జాతీయ చౌక్ బాల్ ఛాంపియన్ పోటీలను ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఈతరం విద్యార్థులకు క్రీడా స్ఫూర్తి చాలా అవసరమని ఒలింపిక్ క్రీడగా గుర్తింపు ఉన్న చౌక్ బాల్ పోటిలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు క్రీడల పట్ల మంచి క్రీడా స్ఫూర్తి వస్తుందని నిర్వాహకులను అభినందించి, క్రీడల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు . ఈ కార్యక్రమంలో ఫరూఖ్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం నేతలు అగ్గనూర్ బస్వం ,తిరుపతి రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మోహన్ ముదిరాజ్, కొమ్ము కృష్ణ, నర్సింహులు, ముబారక్ అలీ ఖాన్, రాజేష్ గౌడ్, సాయి వంశీ, అందే శ్రీకాంత్ ముదిరాజ్, కొప్పునూరి ప్రవీణ్, బచ్చాలి నరేష్ ,అక్రమ్, కె కె కృష్ణ,రాహుల్, అనిల్, రవి తేజ, తదితరులు పాల్గొన్నారు.

